జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 8 | జులై | 2025 ◆ పేజీలు : 5



## ఉద్యమంలా పర్యావరణ పరిరక్షణ

- ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యం
- ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతే మనల్ని కాపాడుతుంది... ఎమ్మెల్యే జారే ఆది నారాయణ
- వన మహోత్సవం 2025 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారే



2 లో ...



## భద్రాచలంకు... పూర్వ వైభవం తీసుకొస్తాం...

**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**భద్రాచలం, జూలై 7, ప్రజాజ్యోతి:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పాత పూర్వ వైభవంగా తేవడానికి భూ సమస్య ఉండుటవలన దేవస్థానం అభివృద్ధి చేయడానికి జాప్యం జరిగిందని, దేవాలయం మాడవీధుల చుట్టూ ఉన్న ఇంటి యజమానులు సమ్మతించటంతో కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేయడంతో మాడవీధుల విస్తరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నాడు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2 లో...

## సాంస్కృతి, సాంప్రదాయాల పండుగ "సీత్ల"

- బంజారా తండాలో పండుగ వాతావరణం..
- నేడు రాష్ట్రవ్యాప్తంగా ఐకమత్యంతో చేసు కోవాలని పిలుపు
- సేవాలాల్ సేన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణా నాయక్

**కొత్తగూడెం, జూలై 07, ప్రజాజ్యోతి:** తెలుగు రాష్ట్రాలలో బంజారాలు అత్యంత వైభవంగా సీత్ల భవానీ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలంగాణ రాష్ట్రం సేవాలాల్ సేన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణా నాయక్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

మిగతా 2 లో...



### గిరిపుత్రులకు కొండంత అండగా......
## శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ.

- పల్లెల్లో అక్షర జ్ఞానాన్ని పంచుతున్న పంతులయ్య.
- విద్యతోనే పేదరికం పోతుంది.... డా. కృష్ణ చైతన్య స్వామి.



**భద్రాచలం, జూలై 7, ప్రజాజ్యోతి:** మన్యం లో అనేక సేవలు చేస్తున్న నృసింహ సేవా వాహిని సంస్థ గత కొన్ని సంవత్సరాలనుండి గిరి పుత్రులకు కొండంత అండగా నిలుస్తూ పేద బిడ్డలకు అక్షర జ్ఞానాన్ని అందిస్తున్నది. ప్రతి సంవత్సరం విద్యావికాసం అనే కార్యక్రమం ద్వారా కొన్ని వేల మంది చిన్నారులకు నోట్ బుక్స్ తో పాటు బ్యాగు లు ఇతర స్టేషనరి కిట్లు చేసి మన్యంలో పేద బిడ్డలకు ఓ వరం లా సేవలం దిస్తున్నది శ్రీనృసింహ సేవా వాహిని. ఈ సందర్భంగా

మిగతా 2 లో...

## అన్నపురెడ్డిపల్లి గ్రామంలో వైద్య శిబిరం



**అన్నపురెడ్డిపల్లి,జూలై 7,ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని ఒడ్డుబజార్ ప్రాంతంలో ఇంటింటి సర్వే నిర్వహించిన అనంతరం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ ప్రియాంక వైద్య సిబ్బందితో కలిసి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 50 మంది రోగులను పరీక్షించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ... వర్షాకాలంలో వినియోగంలో లేని గిన్నెలు, తొట్లు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా తొలగించుకోవాలని, ఇంటి పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యానికి ఆధారం అని సూచించారు. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు ప్రతినెలా ఉపకేంద్రాలలో పరీక్షలు చేయిం చుకోవాలని, మందులు క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, హెచ్ఎస్ ప్రకాశ్ రావు, ఎంఎల్ఎచ్ పీ సోనియా, హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఆశా కార్యకర్తలు నాగమణి, బేబీ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల సాక్షిగా పొదెం వీరయ్యకు అవమానం

- వన మహోత్సవ ఫ్లెక్సీలో అటవీ కార్పొరేషన్ చైర్మన్ ఫోటో గల్లంతు




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,జూలై 7,ప్రజాజ్యోతి :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలపరిధిలోని హేమచంద్రాపు'రం బీట్ ,చాతకొండ సెక్షన్ లో సోమవారం జరిగిన వన మహోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీలలో రాష్ట్ర అటవీ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ఫోటో కనిపించకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రి తుమ్మల సాక్షిగా ఈ సంఘటన జరగడం, దీనిని పొదెం వీరయ్యకు జరిగిన అవమానంగా ఆయన మద్దతుదారులు భావిస్తున్నారు.అటవీ శాఖ అధికారుల తీరుపై మండిపడుతూ, "పొదెం ఒక గిరిజనుడు కాబట్టి మమ్మల్ని ఎవరు ప్రశ్నిస్తారులే అనే ధీమాతో ఫారెస్ట్ అధికారులు పొదెం వీరయ్య ఫోటో పెట్టకుండా చిన్న చూపు చూడడం ఏంటని " అయన మద్దతుదారులు ప్రశ్నిస్తున్నారు. నిజాయితీకు మారుపేరైన పొదెం వీరయ్య ఇలా అవమానపర్చడం సబబు కాదని ,కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికైనా మేల్కోవాలని అయన మద్దతుదారులు మండిపడుతున్నారు.మరోసారి ఇలాంటివి పునరావృతమైతే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు.ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య గారి ఫోటో ఫ్లెక్సీలో వేయవద్దని ఎవరైనా ఆదేశాలు ఇచ్చారా అని ప్రశ్నిస్తూ, ఈఘటనపై సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాలని అభిమానులు కోరుచున్నారు

## ఉద్యమంలా పర్యావరణ పరిరక్షణ

**అశ్వారావుపేట, జూలై 07, ప్రజాజ్యోతి:** ఉద్యమంలా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం మొక్కలు నాటి మన వంతు బాధ్యత నిర్వర్తించాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. సోమవారం వనమహోత్సవం 2025 కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆయన అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, వివేకానంద కూడలిలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక అధికారులు ,విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే అదే ప్రకృతి మనల్ని కాపాడుతుందని రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రంలోని ప్రతిపౌరులు తమ బాధ్యతగా రెండు మొక్కలు నాటాలన్నారు. ప్రతి ఇంటిలో కనీసం మూడు మొక్కలు నాటేలా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు చెప్పాలని, పర్యావరణ పరిరక్షణపై పూర్తి బాధ్యత విద్యార్థులే తీసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మొక్కలు నాటేలా మీరంతా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే పంటలు బాగా పండుతాయని తెలంగాణ రాష్ట్రం రైతు రాష్ట్రం కనుక మనకు వర్షాలు చాలా ముఖ్యమని నేడు మనం నాటే మొక్కలే రేపటి తరంలో మన భవిష్యత్తుని నిర్ణయిస్తాయన్నారు. నియోజకవర్గ కేంద్రంలో త్వరలోనే ఏకో పార్క్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పడిన పట్టణాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దే బాధ్యత నాదేనని ఆరు నెలల్లో ఖచ్చితమైన మార్పు మీరే చూస్తారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలల్లో నేను సైతం చేయుత అనే కార్యక్రమాన్ని చేపట్టమని పాఠశాలల అభివృద్ధి కోసం ఇప్పటివరకు రూ.72 లక్షలు సమకూర్చినట్లుగా తెలిపారు. గత సంవత్సరం వార్షిక బడ్జెట్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం రూ .13 కోట్లు కేటాయించామని ఈ సంవత్సరం కూడా రూ.5 కోట్లు కేటాయిస్తున్నట్లుగా పేర్కొన్నారు. కేరళ ప్రాంతంలో అంగన్వాడి స్కూల్స్ చాలా బాగున్నాయని వాటిలానే నియోజకవర్గంలో 174 అంగన్వాడి స్కూల్స్ ను ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. మీ అందరి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎఫ్ఓ దామోదర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నాగరాజు తహసిల్దార్ రామకృష్ణ , సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, అశ్వారావుపేట దమ్మపేట ఎఫ్ఆర్ వో లు మురళి, శ్రీనివాసరావు, మండల ప్రత్యేక అధికారి ప్రదీప్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, తుమ్మ రాంబాబు, నంద్రు రమేష్, దండాబత్తుల నరేష్, కేదార్నాథ్,వేముల ప్రతాప్ అల్లాడి వెంకట రామారావు, నార్లపాటి రాములు, కర్నాటి శ్రీనివాసరావు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం కు పూర్వవైభవం తీసుకొస్తాం : మంత్రి తుమ్మల

(మొదటి పేజీ తరువాయి...)

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూసేకరణ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న మాడ వీధుల ఇంటి యజమానులను ఒప్పించడానికి రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు శ్రమించి ఎంతో కృషి చేసిందని అన్నారు. అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, దేవస్థానం అభివృద్ధి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 33 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఇంకా నాలుగు కుటుంబాలు మిగిలిపోయాయని ,వారికి కూడా నిధులు ఇప్పించి మాడవీధుల విస్తరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో చేసి దానికి సంబంధించిన ఫైలును సీఎం దృష్టికి తీసుకొని పోయి, దేవదాయ శాఖ ఆగమ పండితుల ప్రకారము దేవస్థానం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు నష్టం జరగకుండా మాడవీధులలో నివాసం ఉన్న కుటుంబాలకు మంచి జరిగేలా వారికి ఇండ్లు ఇప్పిస్తామని, జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని మాడవీధుల యజమానులు కోరినట్లు తన దృష్టికి వచ్చిందని, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరపున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు.అంతకుముందు భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు వరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో కోటి 15 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు నిర్మాణం చేపట్టే శిలాఫలకాన్ని ఆయన శంకుస్థాపన చేసి, దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను పరిశీలించి మాడవీధుల పక్కన ఉన్న హోటల్లో జిల్లా అధికారులతో కలిసి టీ తాగుతూ కాసేపు సేద తీరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ జగదీష్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఈ ఈ సత్యనారాయణ, డి ఈ ఇర్ఫాన్, ఏఈ శ్రీరామ్, మిషన్ భగీరథ ఏఈఈ రాజారావు, జి పి ఈవో శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సాంస్కృతి, సాంప్రదాయాల పండుగ "సీత్ల"

(మొదటి పేజీ తరువాయి...)

బంజారా సోదరులందరూ కలిసి ఆట పాటలతో బంజారా వేషధారణలతో దుస్తులతో నృత్యాలు చేయటం, బంజారాలు సాంస్కృతి సాంప్రదాయాల ప్రతీకగా సీత్ల పండుగను జరుపుకుంటారు. బంజారాలు తరతరాలుగా ఆనవాయితీగా వస్తున్న పండుగ అని వారు అన్నారు. ప్రపంచంలో నివసిస్తున్న లంబాడీలా సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ ఇది ఇలాంటి పండుగ తెలుగు పండుగల్లో లేదన్నారు.ఈ పండుగ బంజారా ఔన్నత్యాన్ని చాటుతుంది అని వారు తెలిపారు.ఈ పండుగ వ్యవసాయం సాగుచేసే ప్రారంభంలో దశలోనే దీనిని ఆషాఢ మాసంలో ఒక మంగళవారం రోజు జరుపుకుంటారని వారు తెలిపారు. ఇది ప్రతీ సంవత్సర మంగళవారం నాడే జరుపుకోవడం, ఈ పండుగ ఆనవాయితే ఇది బంజారాలు జరుపుకునే మొట్టమొదటి పండుగ అని వారు అన్నారు. ఈ పండగలో భాగంగా తండాలలోని సరిహద్దుల్లో పొలిమేర కూడలి వద్ద సీత్ల భవాని అమ్మవారిని ప్రతిష్టిస్తారు పురుషులంతా డప్పు వాయిద్యాలు వాయిస్తూ కోళ్లు,మేకలతో మహిళలు యువతులు బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేసుకుంటూ అమ్మవారిని ప్రతిష్టించిన ప్రదేశానికి వెళ్తారు అని వారు తెలిపారు. అందరు కలిసి లంబాడి భాషలో పాటలు పాడుతారు సీత్ల భవాని దగ్గరకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అమ్మవారికి నైవేద్యంగా గుగ్గిళ్లు,లాప్సి పాయసం సమర్పిస్తారు. ఆ తరువాత కోళ్లు,మేకలను అమ్మవారికి బలి ఇచ్చి వాటి పైనుంచి పశువులను దాటిస్తే పశువులకు రోగాలు రాకుండా వ్యవసాయంలో లంబాడి సోదరులకు మేలు జరుగుతుందని వారి అపారమైన నమ్మకం అని వారు తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని పాడి పంటలు బాగా వ్యవసాయం బాగా అభివృద్ధి చెందుతుందని మా బంజారాల నమ్మకం వనదేవతలను దేవతను పూజించే క్రమంలో పెద్ద మనిషిని పూజారిగా ఉంచి అతని చేతుల మీదగా అన్ని కార్యక్రమలు నిర్వహిస్తారు. ఎక్కువ పశు సంపద వృద్ధి చెందాలనీ తండా ప్రజలందరినీ చాల్లగా ఉండాలని దీవించాలనీ పశువులకు ఎటువంటి రోగాలు రాకూడదనీ ఎలాంటి దుష్టశక్తులు రాకుండా ఉండాలనీ తండావాసులు వారి పశువులను ఒకేచోట చేర్చి అందరూ కలిసి భవాని దేవతను పూజిస్తారు.తండాలో ఉన్న పశువులు మేకలు కోళ్లు పశుసంపద పెరగాలనీ దూడలకు పాలు సరిపోను ఉండాలనీ గడ్డి బాగా దొరకాలనీ క్రూర మృగాల బారిన పడకుండా ఉండాలనీ అటవీ సంపద తరగకూడదని పూజిస్తారు అని వారు తెలిపారు.ముఖ్యంగా తండాలో ఏ కార్యం జరిగినా పెళ్ళి పుట్టుకలు, చావులు పండుగలు అయినా సామూహికంగా తండా పెద్దలే జరిపించేవారు, పెళ్ళి అయితే ఆ తండాలో ఉన్న ప్రతి ఒక్కరూ కలిసిపోయేవారు ఇంటిల్లిపాదీ భోజనంచేసేవారు ప్రతి మనిషి తంతులో పాల్గొనాల్సిందే పాటలతో బంజారాలు తరతరాలుగా ఏడుగురు దేవతలను కొలుస్తారు అని వారు తెలిపారు. ఈ అమ్మవార్ల పేర్లు మేరమ్మ,త్వళ్జ,సీత్ల,మంత్రల్, హింగ్ల,ధ్వాళ్ ఆంగళ్,కంకాళీ, అమ్మవార్లను పూజించి తండాలో ఉన్న ప్రజలకు ఎటువంటి సమస్యలు దరిచేరకుండా ఉండాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారు.ఈ బంజారా పండుగ అవునత్యాన్ని చాటుతుందన్నారు అని వారు తెలిపారు. భవాని పండుగ రోజు గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు అమ్మవారి విగ్రహాల చెంతకు వచ్చి వారి వారి మొక్కులను ప్రత్యేకంగా చెల్లించుకుంటారు తండాలో పశువులు గొర్లు మేకలు కోళ్లు పశుసంపద పెరగాలని తండాలో ఎటువంటి చీడపీడ సమస్యలను పూర్తిగా తొలగిపోవాలని సీత్ల భవానికి మొక్కులు చెల్లించుకోవడం తరతరాలుగా బంజారాలకు వస్తున్న ఆనవాయితీ ఈ పండుగ యొక్క విశేషం ఎంత చెప్పినా చెప్పే విధంగా ఉంటుందని వారు తెలిపారు.

## గిరిపుత్రులకు కొండంత అండగా...... శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ.

(మొదటి పేజీ తరువాయి...)

సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ మన్యం లో అనేక గ్రామాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని పేదరికం రూపుమాపే సాధనం విద్య అని విద్యతోనే అభివృద్ధి ఉంటుందనే సంకల్పం తో దారితెన్ను లేని మారు మూల పల్లెల్లో ఈ విద్యా సంవత్సరం సుమారు 1500 మంది చిన్నారులకు ఈ బ్యాగుల కిట్లను అందజేశామని అన్నారు.ఈరోజు చర్ల మండలం లోని బూరుగుపాడు, చింతగుప్ప, ఆర్ కొత్తగూడెం గ్రామాలతో పాటు దుమ్ముగూడెం మండలం కొత్తదుమ్ముగూడెం లో సైతం చిన్నారులకు ఈరోజు బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. మేము సమాజ శ్రేయస్సు కోసం పని చేస్తున్నామని మేము చేస్తున్న సేవలు కనీసం ఒక్క కుటుంబం లో వెలుగులు నింపినా చాలని, ఇలా ప్రతి కుటుంబం లో మార్పులు వస్తే జన్మనిచ్చిన నేలకు సేవలు చేశామనే మా సంకల్పం నెరవేరుతుందని కేవలం విద్య ద్వారానే పురోగతి ఉంటుందని ఒక పేదవాన్ని ఉన్నతునిగా చేసే సాధనం విద్య మాత్రమే నని అన్నారు.సమాజ సేవే లక్ష్యం గా సాగుతున్న మా సేవా ప్రపంచం లో ఎంతో మంది ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలందిస్తూ తరిస్తున్నారని నిజంగా హరిజన గిరిజన పల్లెల్లో ప్రతినిత్యం శ్రీనృసింహ భక్త కుటుంబం చేస్తున్న సేవలు అమోఘం అని అన్నారు.ఇంత చక్కని సేవలు మన్యం లో అందిస్తున్న సంస్థ సభ్యులకు మన్యం బిడ్డలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి, ట్రస్టీ శ్రీధర్ శర్మ,సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 10 గంటల పనిదినాల జీవో 282 ను ఉపసంహరించుకోవాలి

- జీవో కాపీలను దగ్ధం చేసిన అఖిలపక్ష పార్టీలు, కార్మిక ప్రజాసంఘాలు.



**భద్రాచలం టౌన్, జులై 7(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన 10 దినాలను రాష్ట్రప్రభుత్వం అమలుపరుస్తూ జీవో విడుదల చేయడం కార్మిక చట్టాలను కాల రాయడమేనని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని గాలికి వదిలి వారి శ్రమను కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు, ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కే శ్రీనివాసరావు లు అన్నారు.. తక్షణం జీవో నెంబర్ 282ను ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష పార్టీలు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 10 గంటల పని దినాలు పెంచుతూ ఇచ్చిన జీవో 282జీవో కాపీలు దగ్ధం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గద్దం స్వామి, సిపిఐ పట్టణ కన్వీనర్ మా రెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కెచ్చల కల్పన, టిఆర్ఎస్ పట్టణ నాయకులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మా రెడ్డి శివాజీ, బిఆర్ఎస్ పట్టణ సిఐటియు పట్టణ , ఐ ఎన్ టి యు సి పట్టణ నాయకులు మాధవరావు.. ఏఐటీయూసీ పట్టణ కన్వీనర్ కంభంమెట్టు శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి,టిఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రభుత్వ కుమార్ జై ప్రేమ్ కుమార్ కె సీతామహాలక్ష్మి, సి.పి.ఐ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావు, శోభన్ బాబు, చంటి, ఉమాదేవి, ఐద్వా నాయకులు నాదెళ్ల లీలావతి,పూర్ణ, గౌతమి,సుబ్బలక్ష్మి సిఐటియు నాయకులు వై వెంకట రామారావు, నాగరాజు, అజయ్ కుమార్, భూపేంద్ర,పెయింటర్ వర్కర్ సీనియర్ నాయకులు జాకీ, రాడ్ బెండింగ్ నాయకులు రాజబాబు, బిల్డింగ్ వర్కర్ సీనియర్ నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు..

### ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తు లను పరిశీలించి

# వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 7, ప్రజా జ్యోతి :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన లకు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేశారు.





**గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు కొన్ని.**

కొత్తగూడెం సన్యాసి బస్తీకి చెందిన గోళ్ల రాహుల్ తాను శారీరక వికలాంగుడనని 2020 సంవత్సరం లో డిగ్రీ పూర్తి చేసి ఉపాధి అవకాశాలు లేక కుటుంబం ఆర్థికంగా ఉందని తన పరిస్థితిని అర్థం చేసుకొని ఏదైనా ఉపాధి అవకాశం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించిన అదనపు కలెక్టర్ తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కి ఎండార్స్ చేశారు.

ఇల్లందుకు చెందిన బైరి అనసూర్య తన ఇల్లు శిధిలావస్థలో ఉందని ,ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు చేసిన ఇల్లును తనకు 60 సంవత్సరాలు అని రద్దు చేశారని, తన స్థానంలో తన కుమారుడికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం గృహ నిర్మాణ శాఖ పి డి కి ఎండార్స్ చేశారు.

పినపాక మండలం పోట్లపల్లి గ్రామానికి చెందిన ఆంబోజు వెంకటేశ్వర్లు గృహ జ్యోతి పథకం క్రింద ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకొన్నానని కానీ నేటి వరకు ఉచిత కరెంటు ఇవ్వడం లేదని తనకు గృహజ్యోతి పథకం కింద ఉచిత కరెంటు జీరో బిల్లు వర్తింప చేయగలరని చేసిన దరఖా స్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం విద్యుత్ శాఖ ఎస్ఈకి ఎండార్స్ చేశారు.

లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామానికి చెందిన వంక లక్ష్మయ్య గ్రామపంచాయతీలో సర్వే నంబర్ 97/అ6లో తనకున్న 1:20కుం టల లో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నానని సదరు భూమిలో కొంత భాగం ఇతరులు ఆక్రమిం చుకొ ని సదరు వ్యక్తులు భయభ్రాం తులకు గురి చేస్తున్నారని, అట్టి భూమి ని సర్వే చేయించగలరని చేసిన దరఖా స్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం లక్ష్మీదేవి పల్లి తహసిల్దార్ కి ఎండార్స్ చేశారు.

మణుగూరు కు చెందిన బత్తుల రాములు సర్వే నెంబర్ 138/1559 లో ఒక ఎకరం 20 కుంటల భూమి ఉందని ,దానికి రైతు భరోసా డబ్బులు కూడా వస్తున్నాయని అట్టి పొలం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో పోతుందని ,తనకు వ్యవసాయమే జీవనాధారం మని, కావున తన భూమిని తనకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం ఓఎస్ ఈ సెక్షన్ పర్యవేక్షులకు ఎండార్స్ చేశారు.

అదేవిధంగా మా ఊరు మా బడి కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో టాయిలెట్స్, ఎలక్ట్రికల్ పనులు, వాటర్ సప్లై డైనింగ్ హాల్స్, కాంపౌండ్ వాల్స్, అదనపు గదుల నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం అప్పులు తీసుకువచ్చి అన్ని పనులను పూర్తి చేశామని, అయినప్పటికీ నేటి వరకు గత ప్రభుత్వం గానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ తమకు బిల్లులు మంజూరు చేయలేదని, ఇప్పటికైనా బిల్లులను మంజూరు చేసి తమను ఆదుకోవాలని కోరుతూ పాల్వంచకు చెందిన పలువురు కాంట్రాక్టర్లు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు, ఇందుకు స్పందించిన అదనపు కలెక్టర్ బిల్లులు మంజూరు చేయాలని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లామని ,తిరిగి తమ సమస్యను పరిష్కరించాలని మరొక్కసారి అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని ఆమె ఇచ్చినట్లుగా పలువురు కాంట్రాక్టర్లు విలేకరులకు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

- అదనపు కలెక్టర్కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు
- జీవోను దగ్ధం చేస్తున్న నాయకులు
- 10 గంటల పనిదినమ్ జీవో 282 ను ఉపసంహరించుకోవాలి
- కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సరికాదు
- కలక్తర్ కార్యాలయం ఎదుట ధ్రర్నా చెసి జీవో కాపీలను దగ్ధం చేసిన కార్మిక సంఘాలు



**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 7, ప్రజా జ్యోతి:**కేంద్ర బిజెపి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిపిఎం నాయకులు కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాలకు అందజేశారు, ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రధాన డిమాండ్ తో జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నాహకాలు చివరి దశకి చేరుకున్న సమయం లో తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ లలో భాగంగా ఉన్న పని గంటల పెంపుని అమలు చేయాలని జిఓ ఇవ్వడం చూస్తుంటే కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం లో బిజెపి ,కాంగ్రెస్ లు రెండు దొందు దొందే అని రుజువు అవుతుందన ఐ ఎఫ్ టి యు రాస్త్ర అధ్యక్షులు కృష్ణ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజె రమేష్,రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వర్ ,బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శంకర్ రెడ్డి లు అన్నారు.158 సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినం చట్టాన్ని 12 గంటలకు పెంచుతూ కేంద్ర బిజెపి నిర్ణయం తీసుకుందని ,ఈ నిర్ణయం అమలు లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినాన్ని అమలు చేస్తూ జిఓ తీసుకురావడం కార్మికవర్గాన్ని దొపిడీ చేయడం తో పాటు,రాబోయే కాలం లో పని గంటలను 12 గంటలుగా పెంచడం మార్గాన్ని సులభతరం చేయను కోవడమేనని అన్నారు.కార్మిక విభాగం అంశం రాష్ట్ర పరిధిలో ఉంటే రాష్ట్రాల సంప్రదింపులు,అభిప్రాయాలు తీయనుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఏక పక్షంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్ లని తీసు కువస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏమీ మాట్లాడకపోవడం,కేంద్రం దారిలోనే రాష్ట్ర ప్రభుత్వం నడవడం కార్మికులను దోపిడీ చేసి,కార్పొరేట్ శక్తుల ఆస్తులను,ఆదాయాలను పెంచడం తప్ప మరొకటి కాదన్నారు.పని గంటలు పెంచడం ద్వారా కార్మికుడి ఆరోగ్యం ప్రమాదం లో పడుతుందని,ముడు షిఫ్ట్ లు ఉండే దగ్గర రెండు షిఫ్ట్ లు ఉంటాయాని, దీనితో ఒక షిఫ్ట్ ఎత్తేసి కార్మికులను మిగులుగా తేల్చి,ఉన్న ఉస్యోగాన్ని,కొలువును తీసేస్తారని అన్నారు.తక్షణమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పది గంటల పని దినం జిఓ రద్దు చేయాలని,లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.సభ అనంతరం రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని దినం జిఒ ని దగ్ధం చేశారు.జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు ఉపాధ్యక్షులు దొడ్డా రవి కుమార్, సహాయ కార్యదర్శి కె సత్య, ఏఐటీయూసీ కార్యదర్శి నగేష్,పాల్వంచ పట్టణ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సారంగపాని,గౌని నాగేశ్వర్ రావు,సంజీవ్,మల్లిఖార్జున్, బి ఆర్ టి యు జిల్లా నాయకులు రామిరెడ్డి, నరసింహారావు,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జులై 7 ప్రజా జ్యోతి :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు . సోమవారం కలెక్టర్ మాట్లాడుతూ జూలై 9 , 10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయన్నారు . వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవరణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డేట్, తల్లిదండ్రుల పేర్లను జోడించడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు . ప్రత్యేకంగా 5,15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా నవీకరించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా 0–5 ఏళ్ల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవకాశం కూడా ఈ క్యాంపులో కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహరణకు, చిరునామా మార్పు ఆన్‌లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు.కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకోవాలనుకుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, తమ వివరాలను నవీకరణ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకుల మృతి

- కొల్లాపురం గ్రామంలో విషాదం







**ఇల్లందు, జులై 7, ప్రజాజ్యోతి:** మండలంలోని కొల్లాపురం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.గ్రామానికి చెందిన చీమల ప్రణీత్ (24) సొంత పని నిమిత్తం మండలంలోని కొత్తూరు గ్రామం నుండి కొల్లాపురంకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆదివారం రాత్రి 9:30 గంటల సమయంలో సుదిమళ్ల గ్రామంలో ఆగి ఉన్న బోరు వాహనాన్ని ప్రమాదవశాత్తు వెనుక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించాడు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన పూనెం వంశీకృష్ణ (24) ఆదివారం రాత్రి ఇంట్లో గొడవ పడి గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందాడు. అయితే గ్రామానికి చెందిన ఈ ఇద్దరు యువకులు వాలీబాల్ ఆటలో ప్రతిభావంతులు కావడం, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామంలో ఇద్దరు ఒకే రోజు మృతి చెందడం కుటుంబ సభ్యులను, గ్రామస్తులను కలచి వేసింది. ఇద్దరు యువకులు అవివాహితులు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయండి

- పెండింగ్ బకాయిలు చెల్లించకుండా ఇంకా ఎంతకాలం జాప్యం.
- ఫీజుల కోసం విద్యార్థులు అప్పులు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించదా.





**పాల్వంచ(రూరల్),జూలై 07,ప్రజాజ్యోతి:**తెలంగాణ రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి తమ చదువులు కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం వారికి చెల్లించాల్సిన సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు.పి డి యస్ యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన సౌకర్యాలను, ఫీజు పథకాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ రూపొందించాల్సిన అవసరం ఉంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం అరకొర నిధులను కేటాయించి విద్యార్థులను సమస్యల వలయంలోకి నెట్టి రియంబర్స్మెంట్ పథకాన్ని నీరుగారిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఫీజులు నిలిపివేయడంతో విద్యార్థులు అప్పులు చేసి తమ సదువులను కొనసాగిస్తున్నారు.విద్యాసంస్థలు పరీక్షలు నిర్వహించలేమని తెలిపిన నిమ్మకు నీరెత్తినట్లు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అనుమతులతో నడుస్తున్న ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థలు ఎలాంటి ఫీజు నియంత్రణ లేకుండా ఫీజులను విచ్చలవిడిగా తీసుకుంటూ కోట్ల రూపాయల ఆదాయాన్ని కొందరు ప్రైవేటు వ్యక్తులు పోగేసుకుంటుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుంది తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని ప్రైవేటు విద్యాసంస్థలు ఎల్ కేజీ యూకేజీ విద్యకు లక్షల రూపాయలు విచ్చలవిడిగా వసూలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు.పుస్తకాలు, టై, బెల్ట్, యూనిఫాంలో పేరుతో వ్యాపారాలు జోరుగా కొనసాగిస్తున్నా విద్యా శాఖ అధికారులు స్పందించడం లేదు. తక్షణమే ఫీజు నియంత్రణ చట్టం అమలయ్యే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏవో రామకృష్ణకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేతలు మునిగేల శివ, భానోత్ నరేందర్,ఎ. పార్థసారథి, అబ్దుల్ గని,అఖిల్,శ్రావణి,భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

- లేనిపక్షంలోరాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం
- సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ డిమాండ్



**టేకులపల్లి,జూలై 07, ప్రజాజ్యోతి:** సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధారావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధారావత్ ప్రేమ్ చంద్ నాయక్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చిన లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకపోవడం అంటే లంబాడీ సోదరులను రాజకీయంలో ఉన్నత స్థానాల్లోకి ఎదగనివ్వకుండా అణిచివేయడమేనని వారు విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 లక్షల మంది లంబాడీల జాతి బిడ్డల ఆత్మ గౌరవాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే పరిగణలోకి తీసుకొని లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆత్మగౌరవ పోరాటం చేస్తున్న సేవాలాల్ సేన సైనికులను ముందస్తు అరెస్టు చేయడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడ సామాజిక వర్గాని ఓటు బ్యాంకు గానే వాడుకుంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బంజారాలను లెక్క చేయకపోవడం వల్ల సేవాలాల్ సేన ఆత్మగౌరవ పోరాటం చేస్తుందని అన్నారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న గిరిజన సమస్యలను పరిష్కరించుటకు సేవాలాల్ సేన జిల్లా కమిటీ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ రూపుదిద్దుకున్నామని వారు తెలిపారు. ఇందులో భాగంగానే ఈనెల 14తేదీన సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అదేవిధంగా రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ షరతులు లేకుండా ఎన్నికలలో ఏదైతే వాగ్దానం ఇచ్చారో, ఆ విధంగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరవధిక దీక్ష చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ దీక్షకు సంఘీభావంగా ప్రజలు ప్రజాస్వామికవాదులు అన్ని ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సేవాలాల్ సేన సంఘానికి పూర్తిస్థాయిలో నిర్మాణం చేయాలని జిల్లా నాయకులకు దిశా నిర్దేశించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవి రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రజార కార్యదర్శి జరుపల లాలు నాయక్, జిల్లా నాయకులు బాలు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం



**ఇల్లందు, జులై 7, ప్రజాజ్యోతి :**మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ఇందిరమ్మలబ్ధిదారులైన మిట్టపల్లి స్వరూప ఇంటికి ముగ్గు పోయించుకొని ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సోమవారం వార్డు ఆఫీసర్ గిరీష హాజరై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొలతలు వేసి ముగ్గు పోయించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంబంధించిన నియమ నిబంధనలను లబ్ధిదారులకు వివరించారు. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జ్ ఉలింగ సతీష్, వార్డు ఆఫీసర్ గిరీషలు మాట్లాడుతూ 16వ వార్డు నందు 15 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఇప్పటివరకు 7 ఇండ్లకు నిర్మాణం పనులు ప్రారంభించారన్నారు. మిగతా లబ్ధిదారులు కూడా త్వరతగతిన ఇంటి నిర్మాణం పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ గుడివాడ వీరభద్రం, లింగంపల్లి శీను, మనోజ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
- గ్రేడ్ ముఖ్య నాయకులు పిలుపు



**టేకులపల్లి,జూలై 07,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కెఓసిలో జేఏసీ కన్వీనర్ జె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఇల్లందు ఏరియా నుండి ముఖ్య ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పట్ల దేశవ్యాప్తంగా ఈ నెల 9 న జరుగు సార్వాత్రిక సమ్మె ఒక చెంపపెట్టుగా మారాలని వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ప్రతి ఒక కార్మికుడు నేను సైతం అని భాగస్వామ్యం అయి సమ్మెను విజయవంతం చేయాలనీ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి భూక్య నాగేశ్వరరావు , మహబూబ్ , సత్యనారాయణ ,తోట వెంకటేశ్వర్లు,అజ్మీరా ఉపేందర్ , రామారావు , రాంబాబు, బాసు,సొరపాక అశోక్,ఏఐటీయూసీ రాజారామ్ ,బానోత్ బాలాజీ , ఐఎఫ్టియు రాంసింగ్ , సిఐటియు నాభి , శ్రీనివాస్,మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి జన సురక్ష పథకాలపై అవగాహన



**ఇల్లందు, జులై 7, ప్రజాజ్యోతి :**దత్రి ఆబా జాతీయ గ్రామీణ్ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి జన సురక్ష పథకాలపై మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు సోమవారం ఏపియం దుర్గారావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సామాజిక భద్రత పథకాలు, ఇన్సూరెన్స్ 100 పర్సెంట్ నమోదయ్యే విధంగా చూడాలని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు ఉన్న వారు ఈ పథకానికి అర్హులని, ప్రీమియం రూ. 20 రూపాయలు బీమా కవరేజ్ రూ. 2లక్షల ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయస్సులోపు అర్హులని, ప్రీమియం రూ. 436లతో సంవత్సరానికి భీమా కవరేజీ రూ. 2లక్షల ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన సంవత్సరానికి భీమా కవరేజీ రూ. 2లక్షల అన్నారు. ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించి సైబర్ నేరాలు, ఏపిపి ద్వారా లావాదేవీలు నిర్వహించడంపై వివరించారు. మహిళా సంఘాల సభ్యులు వారి కుటుంబ సభ్యులు సామాజిక భద్రత పథకాలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ బాలకృష్ణ, గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రశాంత్, సిబ్బంది కొమ్మాలు, రామ్మూర్తి, విఓఏలు మంజుల, సుమలత సురేష్, అనిత, నరేష్, రమేష్, గ్రామ సంఘం అధ్యక్షురాలు పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

- 10న వెంకటాపురంలో దమ్మక్క సేవాయాత్ర

**భద్రాచలం, జూలై 7,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారు సోమవారం ముత్తంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశ్శీర్వచనం నిర్వహించారు. 21 ఇదిలా ఉండగా 10న దమ్మక్క సేవా యాత్రను ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి తెలిపారు. అలాగే ఆదే రోజు భద్రాచలంలోదేవస్థానం ఆధ్వర్యంలో దమ్మక్క సేవా యాత్రలో భాగంగా భద్రగిరి ప్రదిక్షణ, నిత్యకల్యాణం, గిరిజన ముత్తైదువులకు సారె పంపిణీ చేయనునున్నారు

# అధికారుల నిర్లక్ష్యం.... పొంచి ఉన్న వరద ముప్పు సమస్య

- 50 మీటర్ల మేర కొట్టుకుపోయిన గోదావరి కరకట్ట రక్షణ గోడ
- తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు



**భద్రాచలం, జూలై 7,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో గోదావరి వరదలను ఎదుర్కొనేందుకు ఒక వైపు అధి కారులు సన్నద్ధమవుతుండగా మరో వైపు వరదలు సమీపిస్తున్న తరుణంలో వారి నిర్లక్ష్యపు పనితీరు బయటపడు తోంది.అయ్యప్పకాలనీ నుంచి ఆశోకనగర్ కాలనీవైపు ఉన్న కరకట్ట రక్షణ గోడ రెండు రోజుల క్రితం వచ్చిన వర్షాలతో కూలిపోయింది. కరకట్ట నిర్మించి చాలా కాలం కావడంతో అక్కడక్కడ బల హీనంగా తయారైంది.మూడేళ్ల క్రితం 72.5అడుగులు వచ్చిన గోదావరి వరదల సమయంలో పలు చోట్ల గోదావరి కరకట్ట దెబ్బ తింది. కరకట్టకు కొన్ని చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. కాని అధికారులు గత మూడేళ్లలో కరకట్టకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టలేదు. మళ్లీ గోదావరి వరదలు 72 అడుగుల మేర వస్తే కరకట్ట ఆగే పరిస్థితి కనిపించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరకట్ట పై భాగంలో నిర్మించిన సీసీ రహదారి సైతం చాలా గుంతలో ఏర్పడ్డాయి.కరకట్టకు రెండు వైపులా పెద్ద పెద్ద వృక్షాలు పిచ్చి చెట్లు ముళ్ల కంపలు ఏర్పడ్డాయి. బ్రిడ్జి సెంటరు నుంచి యటపాక వైపు వెళ్లే కరకట్ట మూడు కి.మీ. మేర నిర్మించారు. అయితే కరకట్ట ఎత్తు 80 అడుగులు ఉండగా కట్టపైన అప్పుడు మూడు అడుగుల మేర రక్షణ గోడ నిర్మించారు. ఈ రక్షణ కూడా నాసిరకంగా ఉండటంతో రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు కూలిపోయింది. కరకట్టకు చాలా చోట్ల రక్షణగా ఉన్న రాళ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడటంతో అధికారులు ఇసుక బస్తాలను వేశారు. ప్రతి ఏడాది భద్రాచలం పట్టణాన్ని వరదల నుంచి కాపాడే గోదావరి కరకట్టను బలోపేతం చేయడం ద్వారానే ప్రజలందరూ సురక్షితంగా ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. గోదావరి కరకట్టను బలోపేతం చేయడం ద్వారానే ప్రజలందరూ సురక్షితంగా ఉంటారని స్థానికులు భావిస్తున్నారు. 70 అడుగుల మేర గోదావరి వరద వచ్చినప్పటికీ భద్రాచలంకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గోదావరి కరకట్టను బలోపేతం చేయాలని కోరుతున్నారు.

## సంక్షేమ పథకాలు ఆర్హులైన గిరిజనునలకు అందాలి

- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్




**భద్రాచలం, జూలై 7,ప్రజాజ్యోతి :** గిరిజన దర్బార్లో గిరిజనుల దరఖాస్తులను నిశితంగా పరిశీలించి ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు అందేలా యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన ఆర్జీలు స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని అన్నారు. ట్రైకార్ ద్వారా సబ్సిడీ రుణాల కోసం పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కోసం పట్టా భూములకు రైతు బంధు రుణాల కోసం పోడు పట్టాలలో పేర్లు మార్పు కోసం జీవనోపాధి పెంపొందించడానికి ఆర్థిక సహాయం కోసం గురుకుల పాఠశాల, కళ్ళాశ్యాలల్లో సీట్ల కోసం పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తులు చేసుకున్నారని అన్నానరు. ఈ కార్యక్రమంలో డీడీ అరుణకుమారి, ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్ , ఈఈ హరీష్, పీవీటీజీ అధికారి రాజారావు, మేనేజరు ఆదినారాయణ పాల్గొన్నారు.

## వ్యక్తి పై కత్తితో దాడి

**టేకులపల్లి( క్రైమ్), జూలై 07,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ ఆఫీస్ సమీపంలోని బేకరీ వద్ద మండలంలోని మూడు తండాకు చెందిన గుగులోతు రవిని తన బాబాయ్ కొడుకు గూగులోత్ వినోద్ కుమార్ కత్తితో దాడి చేయగా మూడు కత్తిపోట్లు పడ్డట్లు స్థానికులు తెలిపారు. ఇరువురి మధ్య భూమి తగాదాలు ఉన్నట్లు గుసగుసలు వినపడుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.... విషయం తెలుసుకున్న టేకులపల్లి ఎస్సై ఏ రాజేందర్ సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.





## 9న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**టేకులపల్లి,జూలై 07, ప్రజాజ్యోతి :** జులై 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి. ఆదర్శ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు టేకులపల్లి మండల కమిటీ పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9న జరుగు దేశవ్యాప్త సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదంచేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి. ప్రసాద్ ఆదర్శతెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు టేకలపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు మూడు బిచ్చు, ఈసం మహేష్ లు కార్మికులకు పిలుపునిచ్చారు.అనంతరం సోమవారం టేకులపల్లి ఎంపీడీవో మల్లేశ్వరికి సమ్మె నోటీస్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 చట్టాలను రద్దుచేసి నాలుగు కోడులు తీసుకురావడాన్ని వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనము 26 వేల రూపాయలు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు నాయకులు ఎర్రయ్య, జంపన్న, అన్నాజీ, మహేష్,బిచ్చు ,గోపా, బాబు, గుంటి భాస్కర్ ,లాలు ,నెహ్రూ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పిఎం కిసాన్ రిజిస్ట్రేషన్ పై అవగాహన



టేకులపల్లి,జూలై07,ప్రజాజ్యోతి : ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్, ఏఈవో శ్రావణిలు సోమవారం మండలంలోని కోయగూడెం, బద్దు తండా గ్రామాలలోని రైతులకు పీఎం కిసాన్ రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించి, రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే సంక్షేమ పథకాలకు రైతులు అర్హులవుతారు కాబట్టి మండలంలోని రెవెన్యూ పట్టా ఉన్న రైతులందరికీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చర్ల రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**భద్రాచలం, జూలై 7,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో చర్ల రోడ్డు నుంచి అంబేద్కర్ సెంటరు వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆనంతరం భద్రాచలం రామాలయం పరిసరాలను మంత్రి తుమ్మల పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో పునరావాస ప్యాకేజీ పనులను త్వరగా పూర్తి చేసి రామాలయ విస్తరణ ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## నూతన సబ్ యార్డ్ నిర్మాణం కొరకు ఏఎంసీ చైర్మన్, డిప్యూటీ ఇంజనీర్ స్థల పరిశీలన

- రైతుల సౌకర్యార్థం,ఎమ్మెల్యే కోరం కనకయ్య చొరవతో



**టేకులపల్లి,జూలై 07, ప్రజాజ్యోతి :** టేకులపల్లి మండలం సబ్ మార్కెట్ యార్డ్ నందు ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదేశానుసారం రైతుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ బోయే ఆఫీస్ బిల్డింగ్,టాయిలెట్స్, సిసి మొదలగు అభివృద్ధి పనుల నిమిత్తం ఖమ్మం మార్కెటింగ్ డిప్యూటి ఇంజనిర్ మల్లేష్, ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబులు కలిసి యార్డ్ స్థలాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ జారే సమ్మక్క,మార్కెట్ కార్యదర్శి వి. సుచిత్ర,మార్కెట్ గ్రేడ్ 03 కార్యదర్శి ఈ. నరేష్ కుమార్,మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాహితి డిగ్రీ కళాశాలకు రెండు గోల్డ్ మెడల్స్



**ఇల్లందు, జులై 7, ప్రజాజ్యోతి :** కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాపకోత్స వంలో ఇల్లందు సాహితి డిగ్రీ కళాశాల విద్యార్థిని ఐశ్వర్య లాహోటి బికామ్ (సీఏ) కోర్సులో రెండు గోల్డ్ మెడల్స్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని కళాశాల డైరెక్టర్ దమ్మాల పాటి వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లా డుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో కూడా 6 గోల్డ్ మెడల్స్ సాధిం చినట్లు పేర్కొన్నారు. కళాశాల స్థాపించిన 19 సంవత్సరాల్లో 8 గోల్డ్ మెడల్స్ సాధించడం గర్వకారణమన్నారు. దీనితో పాటు తమ కళాశాల మిగతా కళాశాలలు సాధించలేని బహుళజాతి కంపెనీలలో క్యాంపస్ ప్లేస్ మెంట్ లు సాధించినట్లు తెలిపారు. తమ కళాశాలలో విద్యతో పాటు విద్యార్థి ఎంచుకు న్న రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. తమ విద్యార్థులు బీకాం తో పాటు బిఏ, బీఎస్సీ నుండి కూడా యూనివర్శిటీ ఫస్ట్ ర్యాంకర్ సాధిం చినట్లు తెలిపారు. 2 గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థిని అభినందించారు.